

## బీఆర్ఎస్ పార్టీకి యువ నాయకుడు గణేష్ రాజీనామా

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 13 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన యువకుడు గణేష్ కళ్యాణం ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ లోకీ వచ్చిన విషయం తెలిసిందే. కానీ పార్టీ లో కొందరీ నాయకుల స్వార్థ నిర్ణయాల వలన తాను  పార్టీ నుండి వీడినట్టు, రాజీనామా పత్రంను గ్రామ పార్టీ అధ్యక్షులకు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం తాను గతంలో లాగే యువతను క్రీడల్లో, చదువులోను ప్రోత్సహిస్తూ సామాజిక వేత్త గానే ఉంటానని చెప్పారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ

### రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్



రామకృష్ణాపూర్ మార్చి 13 వాయిస్ టుడేబీ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ 9వ వార్డు నందు బుధవారం ఎస్సై రాజశేఖర్ సీసీ కెమెరాలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ అరికట్టవచ్చని, ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని కాలనీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సీసీ కెమెరాలు ద్వారా రికార్డు చేయబడి ఉంటాయని అందువల్ల నేరాలకు పాల్పడే వారికి శిక్ష విధించవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు సీసీ కెమెరాలు లేని ఏరియా లో ఎక్కువగా దొంగతనం జరుగుతున్నాయని వాటిని అరికట్టాలంటే కాలనీలో అందరూ ఒకరికొకరు సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.



## ఇంద్రకరణ్ రెడ్డితో సంబంధం లేదు

### ఆయన చేరిక విషయం నాకు తెలియదు

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి మార్చ్ 13: ఖానాపూర్..భారత్ రాష్ట్ర సమితి నేత మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనుక తాను సమన్వయం చేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఖానాపూర్ శాసనసభ్యుడు  వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం ఆయన హైదరాబాదు నుంచి మీడియాతో ఫోన్ లో మాట్లాడారు. అసలు ఇంద్రకరణ్ రెడ్డి తో తనకు కనీస సంబంధాలు కూడా లేవని చెప్పారు. నా ఫోన్ నెంబర్ కూడా తన వద్ద లేదన్నారు. అయితే సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరిక విషయంపై తమకు అధిష్టానం నుంచి సమాచారం ఉందన్నారు. ఇక మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సహా ఇతర నేతల చేరిక విషయం తమకు తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తనతో ఇప్పటిదాకా మాట్లాడలేదని... తాను ఆయనతో కాంగ్రెస్ లో చేరే విషయం పై సమన్వయం చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారం అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆయన మాత్రమే చూస్తారని చెప్పారు. మీడియా అనవసరంగా ఇలాంటి ఆధారం లేని వార్తలు రాయవద్దని విజ్ఞప్తి చేశారు.

## పోచమ్మ దేవాలయంలో విద్యుత్ దీపాలు లేక బస్తి ప్రజల ఇబ్బందులు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 13 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శాంతి ఖని బస్తీలో గల పోచమ్మ దేవాలయంలో గత 30 సంవత్సరాలుగా బస్తీ వాసులు పూజలు నిర్వహిస్తున్నారు.కానీ పోచమ్మ దేవాలయం చుట్టుపక్కల కరెంట్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,రాత్రి సమయంలో ఆలయం వద్ద కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బస్తీ వాసులు బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా దృష్టి కి తీసుకువెళ్లారు. వెంటనే సహృదయంతో స్పందించిన శ్వేత వెంటనే మున్సిపాలిటీ సిబ్బందిని పంపించి పోచమ్మ దేవాలయం వద్ద విద్యుత్ దీపాలు అమర్చాలని సూచించారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతకు బస్తీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్య విలువలు కాపాడేలా చర్చలు జరగాలి





మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 13 2024 (వాయిస్ టుడే) : పార్లమెంట్ లో ప్రజా సమస్యల మీద జరిగే ఆరోగ్యకరమైన చర్చలు ప్రజాస్వామ్య విలువలకు అద్దం పట్టేలా ఉండాలని ,ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ సి ఓ ఈ బెల్లంపల్లి ప్రిన్సిపల్ ఐనాల సైదులు అన్నారు .ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నెహ్రూ యువ కేంద్ర, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, బెల్లంపల్లి సంయుక్తాధ్వర్యంలో జిల్లాస్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్  కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ముందుగా సుశీల్ బర్డ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు పార్లమెంట్ సమావేశాల్లో ప్రజల తరఫున సమస్యలను ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకుపోయి సమస్యలపై చర్చించే విధానం అత్యంత పారదర్శకంగా జరగాలన్నారు. విద్యార్థులు పార్లమెంట్ సమావేశాల వివరాల విధానాన్ని తెలుసుకోవడంలో ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. భారతదేశ%శీ% అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పది కాలాలపాటు నిలబడడానికి పార్లమెంట్ లో జరిగే ఉత్తమ చర్చలే పునాది అన్నారు. పార్లమెంటు సభ్యులకు కావలసిన ప్రాథమిక జ్ఞానం, ప్రజా అవసరాలపై అవగాహన, సమస్యల పరిష్కారం కై కృషి చేయాలన్న తపన మరింత పెరగాలన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే పార్లమెంట్ సభ్యుల హుందాతనం పెరుగుతుందన్నారు. పార్లమెంటు సమావేశాలలో జరిగే చర్చల ప్రతిబింబించేలా విద్యార్థులను తీర్చిదిద్ది వారిలో రాజకీయ చైతన్యంతో పాటు ప్రజాస్వామ్యం పట్ల, ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన కలిగిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నైబర్హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నెహ్రూ యువ కేంద్ర%శీ% చేస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతుందన్నారు. అనంతరం జరిగిన యూత్ పార్లమెంట్ లో ప్రతిపక్షాలు, ప్రభుత్వ పక్షం వాడివేడిగా చేసిన చర్చలు ఆకట్టుకున్నాయి.పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుల ప్రతిపాదన ఆమోదం, విమర్శలు ప్రతి విమర్శలు హిందీ ఇంగ్లీష్ భాషలలో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో పార్లమెంటు సభ్యులు నిర్వర్తించాల్సిన బాధ్యతలను యధాతథంగా ప్రదర్శించి వహ్వా అనిపించారు. ఈ కార్యక్రమంలో ముందుగా  స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న పలువురిని ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ సుషీల్ బడ్,సీనియర్ రిసోర్స్ పర్సన్స్ గజెల్లి మోహన్,మేళ్ళచెర్వు జానకి,ముద్దసాని శోభ,చందా లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్, భోగె శ్రీలత , వరమని ప్రమోద్ కుమార్,స్వాతి, అనుముల అనిరుద్,ఎన్.వై.కె. సిబ్బంది సాయి, సురేష్, మజీద్, కె.రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలను అందజేసిన జిఎం మనోహర్



మందమర్రి మార్చి 13 వాయిస్ టుడే : మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లు 11 మందికి జిఎం మనోహర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మనోహర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1708 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగుల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సీ ఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, మైత్రేయ బంధు డి వై పి ఎం రాజలింగు, పాల్గొన్నారు.

## నూతన సీఐ ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మందమర్రి మార్చి 13 వాయిస్ టుడే: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మందమర్రి పట్టణ సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ల రమేష్, నల్లాల క్రాంతి, పైడిమల్ల నర్సింగ్, కాసర్ల శ్రీనివాస్, నామిని ముత్తయ్య, ఎర్ర రాజు, బీరం శ్రీనివాస్, విజయ్, మైనార్టీ నాయకులు ఎండి ఇషాక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మధుకర్ యాదవ్ జన్మదిన వేడుకలకు హాజరైన యువజన అధ్యక్షులు వేల్పుల

వాయిస్ టుడే ప్రతినిధి సూర్యాపేట జిల్లా: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లింగంపల్లి మధుకర్ యాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేల్పుల రమేష్ మేఫా ఆర్థిక కార్యదర్శి కోలా కర్ణాకర్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమనికి సంపత్, శేఖర్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## జూన్ మాసానికి శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల చేయనున్న టీటీడీ

**ఈ నెల 18 నుంచి ఆర్జిత సేవల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్లు**

**మార్చి 21న వివిధ రకాల ఆర్జిత సేవల టికెట్ల కోటా విడుదల**

**ఈ నెల 21న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల**

**ఈ నెల 25న  రూ.300 ప్రత్యేక దర్శన టికెట్ల విడుదల**

**ఈ నెల 23న శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, వసతి గదుల కోటా విడుదల**

తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జూన్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను విడుదల చేయనుంది. ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆర్జిత సేవల లక్కీ డిప్ వివరాల నమోదుకు అవకాశం కల్పిస్తారు. ఈ నెల 21న ఉదయం 10 గంటలకు మరిన్ని ఆర్జిత సేవల టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు. ఈ నెల 21న ఉదయం 10 గంటలకు జ్యేష్ఠాభిషేకం ఉత్సవ వికెట్లను ఆన్ లైన్ లో అందుబాటులోకి తీసుకురానున్నారు. తిరుమలలో జ్యేష్ఠాభిషేకం జూన్ 19 నుంచి 21 వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 21న మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవా టికెట్లు, శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల చేయనున్నారు. ఈ నెల 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు విడుదల చేయనున్నారు. అదే రోజున ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, వసతి గదుల కోటా విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం వృద్ధులు, దివ్యాంగుల కోసం దర్శన టికెట్లు ఆన్ లైన్ లో అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ నెల 25న ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక దర్శన టికెట్లు విడుదల చేయనున్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించాలి

### ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి

### అర్థ గణాంక శాఖ, ప్రణాళిక అభివృద్ధి సొసైటీ కార్యాలయాలను తనిఖీ చేసిన చిన్నారెడ్డి



హైదరాబాద్ నుంచి  ప్రత్యేక ప్రతినిధి  : రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పకడ్బందీగా ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అర్థ గణాంక శాఖ అధికారులకు సూచించారు. బుధవారం అర్థ గణాంక శాఖ, ప్రణాళిక అభివృద్ధి సొసైటీ కార్యాలయాలను చిన్నారెడ్డి సందర్శించి ఆయా శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలోని వివిధ విభాగాలను చిన్నారెడ్డి నిశితంగా పరిశీలించారు. ఆయా శాఖలలో జరుగుతున్న పనుల తీరు శాఖల కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యాలయాలలోని ప్రతి విభాగాన్ని చిన్నారెడ్డి కలియ తిరిగారు. అధికారులు, ఉద్యోగుల వివరాలు, విధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గ్రామస్థాయి నుంచి సేకరించి వివిధ అంశాల గణాంక వివరాలు కుల, జన, జంతువులు, పాఠశాలలు, ఇతర వివరాల సర్వే విధానం, వాతావరణ విశ్లేషణ చేయడం వంటి అంశాలపై చిన్నారెడ్డి దృష్టిని సారించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో వివిధ శాఖలకు గణాంకాలు సర్వే వివరాలు ఇతర సమాచారాన్ని అందించడంలో ప్రణాళిక శాఖ కీలక పాత్రను పోషిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక శాఖ అధికారులు నూతన ఒరవడితో పని చేయాల్సిన అవశ్యకత ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకోసం ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను రూపొందించాలని చిన్నారెడ్డి అధికారులకు సూచించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత పై ప్రభుత్వానికి ప్రజలకు ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని ఇవ్వాలని కూడా చిన్నారెడ్డి అధికారులకు సూచించారు. అర్థ గణాంక శాఖ సంచాలకులు దయానంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశాల్లో డైరెక్టర్ దయానంద్, ఉన్నతాధికారులు రవీందర్ రెడ్డి, రమణ, శివ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.